ఒట్టేశారు... గట్టున పెట్టేశారు..

- అధికారం కోసం ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ
- పదేళ్లలో రైతులను కేసీఆర్ కడుపులో పెట్టుకున్నారు
- బీఆర్ఎస్ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు

తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కరకగూడెం : మండల కేంద్రంలో ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

మణుగూరు: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

సారపాక : బూర్గంపహాడ్ ఆర్ఐకు వినతిపత్రం అందజేస్తున్న నేతలు

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 22 : అధికార దాహం కోసం కాంగ్రెస్ పార్టీ చేయని వాగ్దానాలు లేవు.. పెట్టని ఒట్టులు లేవు. ప్రజలను మాయ చేసేందుకు ఆరు పథకాలు అంటూ ప్రగల్భాలు పలికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొద్ది నెలలోనే ఆరు పథకాలు అమలు చేస్తాం భగంతునిపై ఒట్టు పెట్టుకున్నారు. ఇప్పుడు గెలిచి అధికారం చేపట్టి ఎనిమిది నెలలు అవుతున్నా ఆరు పథకాలు అంతంత మాత్రం అందిస్తూ ఒట్టు తీసి గట్టున పెట్టారు అని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు, వినతిపత్రాల అందజేత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో రైతులను కేసీఆర్ కడుపులో పెట్టుకుని కాపాడుకున్నారని అన్నారు. కానీ మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను అమలు చేయడంలో కాలయాపన చేస్తున్నదని దుయ్యబట్టారు. షరతులు లేని రూ.2 లక్షల లోపు ఋణాలను పూర్తిగా మాఫీ చేస్తామని నమ్మబలికి నేడు సగం మందికి కూడా చేయకపోవడంతో రైతులు ధర్నాలు చేస్తున్నారన్నారు. షరతులు లేని రుణమాఫీతో పాటు పేదలకు ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని లేని పక్షంలో ప్రజల పక్షాన బీఆర్ఎస్ ఉండి పోరాడుతుందని హెచ్చరించారు.

బీఆర్ఎస్ ధర్నాతో దద్దరిల్లిన కొత్తగూడెం
అర్హులందరికీ రుణమాఫీ అవ్వాల్సిందే : మాజీ ఎమ్మెల్యే వనమా

కాంగ్రెస్ సర్కారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక బీఆర్ఎస్‌పై బుదర జల్లే ప్రయత్నం చేస్తుందని, అర్హులైన ప్రతిఒక్కరికీ రుణమాఫీ చేయాల్సిందేనని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో రుణమాఫీపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ఉపయోగం లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే రైతులకు న్యాయం జరిగిందన్నారు. సీతారామ ప్రాజెక్టు కేసీఆర్ ప్రభుత్వంలో నిర్మాణం చేస్తే ఇప్పుడు వీళ్లు ప్రారంభించి మేమే చేశాం అని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. నాయకులు వనమా రాఘవేంద్రరావు, మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చండ్రుగొండలో జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

పూటకో మాట మారుస్తున్న కాంగ్రెస్.. ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్

ఇల్లెందు రూరల్, ఆగస్టు 22 : కాంగ్రెస్ ప్రభుత్వం పూటకో మాట మారుస్తున్నదని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ అన్నారు. గురువారం మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్‌తో కలిసి జగదాంబసెంటర్లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి బైక్ ర్యాలీతో తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బోగస్ మాటలు చెబుతున్నారన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పి అధికారంలోకి వచ్చి రైతులను రోడ్డు పైకి తీసుకువచ్చారన్నారు. ప్రభుత్వం రెండు లక్షల రూపాయలను కుటుంబంలో ఒక్కరికే చెల్లిస్తామని అనడంతో పాటు అదనంగా ఉన్న సొమ్మును వడ్డీతో సహా చెల్లిస్తేనే రుణమాఫీ అమలవుతుందని చెప్పి కొర్రీలు విధించడంపై రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంతో రైతులెవ్వరూ కార్యాలయాల చుట్టూ తిరిగిన దాఖాలలు లేవన్నారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ నిలబడి న్యాయం జరిగే వరకు పోరాడుతుందని స్పష్టం చేశారు. అలాగే అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అర్హత కలిగిన రైతులందరికీ రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. టేకులపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మర్ల వరప్రసాద్‌గౌడ్, బోడ బాలునాయక్ ఆధ్వర్యంలో రహదారిపై నిరసన తెలిపి తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం తహసీల్దార్ నాగభవానికి వినతిపత్రం అందించారు. చండ్రుగొండ బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏపీజీవీబీ, తహసీల్దార్ కార్యాలయం, రైతువేదికల ఎదుట రైతులతో కలిసి నాయకులు ధర్నా నిర్వహించారు. చండ్రుగొండలో జాతీయరహదారిపై గంటకు పైగా రాస్తారోకో, ప్రదర్శన నిర్వహించి, డిమాండ్లతో కూడిన వినతిని తహసీల్దార్ సంధ్యారాణికి అందజేశారు. దమ్మపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో బీఆర్ఎస్ నాయకులతో పాటూ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని తహసీల్దార్ నరేశ్‌కు వినతిపత్రం అందించారు. ములకలపల్లిలోని రైతువేదికలో సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ఆధ్వర్యంలో స్థానిక రైతువేదికలో ఏఈవో మనోహర్‌కు రుణమాఫీ అందరికీ వర్తింపజేయాలని వినతిపత్రం అందించారు. ములకలపల్లిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, డిమాండ్లతో కూడిన వినతిని సమర్పించారు. అశ్వాపురం తహసీల్దార్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం నాయకులు ఆర్ఐ, ఏవోకు వినతిపత్రం సమర్పించారు. భద్రాచలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కరకగూడెం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించి తహసీల్ సిబ్బందికి వినతిప్రతం అందజేశారు.

అశ్వారావుపేట టౌన్ : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

టేకులపల్లి : తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అన్నపురెడ్డిపల్లి : వినతిపత్రం సమర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు, రైతులు

చండ్రుగొండలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను వారిస్తున్న పోలీసులు

బూర్గంపహాడ్ : భద్రాచలం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పినపాక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



అశ్వాపురం : తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అర్హులకు రుణమాఫీ చేయాలంటూ మాజీ మంత్రి వనమా ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇల్లెందు రూరల్ : బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మణుగూరు** బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బేతం అరుణ** W/o **వెంకట రామయ్య**, వయస్సు: 41సం॥లు, నివాసం : ఇ.నెం.7-125, నెల్లిపాక శివారు, మల్లెలమడుగు గ్రామం, అశ్వాపురం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు,తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు, ఖమ్మం బూర్గంపహాడ్ సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలో గల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం నెల్లిపాక శివారు మల్లెలమడుగు గ్రామము, మల్లెల మడుగు గ్రామపంచాయితీ రికార్డులలో నా పేరున నమోదు కాబడిన ఇంటి నెం. 7-125, ఖాళీ స్థల విస్తీర్ణము :225-555 చ॥గ॥, **డాక్యుమెంట్ నెం. : 94/2024**, ఆర్‌సిసి బిల్డింగ్ కట్టుబడి విస్తీర్ణము : 669.48 చ॥అ॥ ఎసిసి లెట్రిన్ బ్రాతూమ్ 24.00 చ॥అ॥ దారికి సరిహద్దులు : **తూర్పు:** కామర్ల ఆదిలక్ష్మి గారి స్థలం, **పడమర:** గ్రామపంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : గ్రామపంచాయితీ రోడ్డు, **దక్షిణము** : నక్కా కుమారి గారి ఖాళీ స్థలం.

పలివెల గణేష్‌బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మణుగూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మారం శ్రీనివాసరెడ్డి**, S/o : **వెంకటరెడ్డి**, వయస్సు : 31 సం॥లు, నివాసం : ఇ.నెం. 4-99, నాగినేనిప్రోలు గ్రామము, బూర్గంపాడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : రిజిస్ట్రేషన్ జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ ఏరియాలో చేరిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ రెవిన్యూ డివిజన్‌లోని బూర్గంపాడు రెవిన్యూ మండలంలోని లక్ష్మిపురం గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన బూర్గంపాడు శివారు లక్ష్మిపురం గ్రామంలోని సర్వే నెం. 454/12/ఆ, 454/13/ఆ, 454/17/ఆ, 454/18/ఆ లలోని విస్తీర్ణం య.20-00 గుంటలు మెరకభూమిని ప్లాట్లుగా విభజించినదానిలో జైరామ్ ఎన్‌క్లేవ్-3, ప్లాటు నెం. 539,540గా గల 200 చదరపు గజములు మాత్రం, **డాక్యుమెంట్ నెం. 1367/2012** గల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు :** 33 అడుగుల ఇంటర్నల్ రోడ్డు - 60'-00'', **పడమర :** ఐటిని వారి భూమి - 60'-00'', **ఉత్తరం :** ప్లాటు నెం. 541 - 30'-0'', **దక్షిణం :** ప్లాటు నెం. 538 - 30'-0''.

పలివెల గణేష్ బాబు, అడ్వకేట్, కొత్తగూడెం.
సెల్ : 9849246278

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రుద్రంపూర్ (బ్రాంచ్ కోడ్:20942), భద్రాద్రికొత్తగూడెం జిల్లా

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింద తెలియజేయబడిన ఖాతాదారు మా బ్యాంకు యందు బంగారు ఆభరణములు తాకట్టు పెట్టి ఋణం పొంది యున్నారు. అట్టి ఋణమును సకాలంలో చెల్లించని కారణంగా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణములను **''ఎక్కడ ఎట్లా ఉన్నవి అట్లే''** అన్న ప్రాతిపదికపై **ది. 30-08-2024 ఉదయం 11.00 ని॥ల నుండి మా రుద్రంపూర్** బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించబడును.

అకౌంట్ నెం.	ఖాతాదారుని పేరు & చిరునామా	బకాయి రూ.లలో	మొత్తం బరువు గ్రా॥లలో
40711294642	Rajesh Gajc, S/o. సత్యనారాయణ, H.No. 1-2-94/11, పాత కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా- 507 101	15,000/- అధనంగా వడ్డీ +చార్జీలు	6-30

షరతులు : 1) వేలంలో పాల్గొనదలచిన వారు ధరావత్తు సొమ్ము రూ. 10,000/- చెల్లించి పాల్గొనవలెను. 2) వేలంపాట ద్వారా ఆభరణములు పొందినవారు మొత్తం సొమ్మును వెంటనే చెల్లించవలెను. 3) వేలంపాట నిర్వహించుటకు గానీ, రద్దు చేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. ఆభరణములను వేలం సమయములో మాత్రమే తనిఖీ చేసుకొనవలెను. 4) పూర్తి వివరాలకు రుద్రంపూర్ బ్రాంచ్ మేనేజర్, సెల్ : 9642972855ను సంప్రదించగలరు.

సం/- బ్రాంచ్ మేనేజర్

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 22 : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి ప్రియాంక అన్నారు. గురువారం మండలంలోని ఎర్రగుంట ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రియాంక జ్వర పీడితులకు వైద్యపరీక్షలు చేసి, మందులను పంపిణీ చేశారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ప్రియాంక

కార్మికుల సంక్షేమమే ఐఎన్‌టీయూసీ లక్ష్యం

టేకులపల్లి, ఆగస్టు 22 : సింగరేణి కార్మికుల సంక్షేమమే ఐఎన్‌టీయూసీ లక్ష్యం అని జనరల్ సెక్రెటరీ త్యాగరాజు అన్నారు. గురువారం కోయగూడెం ఉపరితల గనిలో కేవోసీ ఫిట్ సెక్రటరీ అశోక్‌కుమార్ అధ్యక్షతన మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా త్యాగరాజు, ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె.వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

టేకులపల్లి, ఆగస్టు 22 : కలకత్తాలో జూనియర్ డాక్టర్ మౌమితపై లైంగికదాడి చేసిన దోషులను కఠినంగాశిక్షించాలని ఐఎఫ్‌టీయూ పీపైఎల్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. గురువారం బోడురోడ్డు సెంటర్‌లో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు.

కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న నాయకులు

డయాలసిస్ సేవలు సద్వినియోగం చేసుకోండి

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 22 : స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహిస్తున్న డయాలసిస్ సేవలను కిడ్నీ బాధితులు సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ రాధారుక్మిణి కోరారు. గురువారం ఆమె మాట్లాడుతూ.. ఉచితంగా ప్రభుత్వ వైద్యశాలలో అందుబాటులో డయాలసిస్ సేవలు అందించడం మన అదృష్టంగా భావించాలన్నారు.

అశ్వారావుపేట ఏడీఏగా రవికుమార్

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 22 : నియోజకవర్గ వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు(ఏడీఏ)గా రవికుమార్ గురువారం విధుల్లో చేరారు. ఇప్పటి వరకు ఏడీఏగా పనిచేసిన అబ్జల్ బేగం సాధారణ బదిలీల్లో భాగంగా సిరిసిల్ల ఇన్‌చార్జ్ డీఏవోగా వెళ్లారు.

వృద్ధులకు వైద్యశిబిరం

ఇల్లెందు రూరల్, ఆగస్టు 22 : మండలంలోని కొమ్ముగూడెం గ్రామ పంచాయతీలో ఆయుష్‌శాఖ సహకారంతో వృద్ధులకు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వృద్ధులకు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఆయుష్ పోగ్రాం మేనేజర్ డాక్టర్ మహేశ్‌గౌడ్, మెడికల్ ఆఫీసర్ జి. విజయశ్రీ, ఫార్మాసిస్ట్ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

బూర్గంపహాడ్(భద్రాచలం), ఆగస్టు 22: భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీమద్ భాగవత సప్తాహ పారాయణం

బూర్గంపహాడ్ (భద్రాచలం), ఆగస్టు 22: భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలోని చిత్రకూట మండపంలో శుక్రవారం నుంచి 30వ తేదీ వరకు శ్రీమద్ భాగవత సప్తాహ పారాయణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రమాదేవి గురువారం తెలిపారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రతి రోజూ శ్రీమద్భాగవత పారాయణం, విశేషహవనం, తీర్థప్రసాదగోష్ఠి తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్యులు త్రిదండి అహోబిల రామానుజజీయర్‌స్వామిచే ప్రవచనాలు ఉంటాయని, భక్తులు హాజరై ఈ సప్తాహ పారాయణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సబ్‌జైల్‌లో ఖైదీలకు వ్యాధులపై అవగాహన

బూర్గంపహాడ్(భద్రాచలం), ఆగస్టు 22: భద్రాచలంలోని సబ్‌జైల్‌లో ఖైదీలకు సబ్‌జైల్ సూపరింటెండెంట్ ఉపేంద్ర ఆధ్వర్యంలో గురువారం ఆక్టివ్ టీబీ కేస్ ఫైండింగ్ ప్రోగ్రామ్, హెచ్ఐవీ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సాతి ఎన్‌జీవో కోఆర్డినేటర్ డాక్టర్ దేవేందర్ హెచ్ఐవీపై వివరించారు. డీపీఎం, ఏసీఎస్ఎం కోఆర్డినేటర్ సోమయ్య, సెక్యూర్ ఎన్జీవో సిబ్బంది, ప్రసాద్, ఎస్‌టీఎస్, ఎన్‌టీఈపీ కీ స్టాఫ్ పాల్గొన్నారు.

పురుగుమందు తాగి వ్యక్తి మృతి

కరకగూడెం, ఆగస్టు 22: పురుగు మందు తాగి వ్యక్తి మృతిచెందిన ఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మోతే గ్రామానికి చెందిన మంద సారయ్య (50) కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో మద్యం మత్తులో పురుగు మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. భార్య వెంకటమ్మ ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళా సంఘాల సభ్యుల ధర్నా

జూలూరుపాడు, ఆగస్టు 22: మండలంలోని కరివారిగూడెం గ్రామానికి చెందిన స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు గురువారం స్థానిక సెర్ప్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కొమ్ముగూడెం గ్రామానికి చెందిన వీవోఏ.. కొన్ని సంఘాల డబ్బులను బ్యాంకులో జమ చేయలేదని, దీంతో బ్యాంకర్లు నోటీసులు ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వీవోఏపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పీఆర్‌సీ విడుదల చేయాలి

జూలూరుపాడు, ఆగస్టు 22: ఉపాధ్యాయులకు డీఏ, పీఆర్‌సీ వెంటనే ప్రకటించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డి.వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక జిల్లాపరిషత్ సెకండరీ స్కూల్‌లో గురువారం ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రేడ్-2 హెచ్ఎంలకు ఉద్యోగోన్నతులు కల్పించాలన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రతను తగ్గించేందుకు వెంటనే డీఎస్సీ ప్రకటించాలని కోరారు. నాయకులు కళావతి, ఉపేందర్, పుల్లారావు, లక్ష్మీనర్సయ్య, ఉమ, రామనాథం, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

పాల్వంచ, ఆగస్టు 22: పాల్వంచలోని కేజీబీవీ స్కూల్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలన్న డిమాండుతో ఈ నెల 30న హైదరాబాద్‌లోని ఎస్‌డీపీ ఆఫీస్ ముందు ధర్నా చేయనున్నారు. ఈ కార్యక్రమ కరపత్రాన్ని ప్రగతిశీల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల రమేష్ గురువారం విద్యాలయలో ఆవిష్కరించారు. నాయకులు మీనాకుమారి, అచ్చమ్మ, లలిత, రజిత, సుశీల, పద్మ, నాగమణి పాల్గొన్నారు.

నిరుపేద వైద్య ఖర్చులకు సాయం

పాల్వంచ/పాల్వంచ రూరల్, ఆగస్టు 22: పాము కాటు బాధితుడి వైద్య ఖర్చులకు కొందరు ఆర్థిక సాయం అందించారు. మండలంలోని పాండురంగాపురానికి చెందిన గొర్రెల కాపరుడు అమృతబాబు ఆదివారం మందను సమీప అడవికి తోలుకెళ్లాడు. అక్కడ అతడిని పాము కాటేసింది. గ్రామస్తులు పాల్వంచ ప్రభుత్వాసుపత్రికి, అక్కడి నుంచి కొత్తగూడెం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వైద్య ఖర్చుల కోసం గ్రామస్తులు విరాళాల రూపంలో దాదాపు రూ.30వేలు అందించారు. ఈ విషయం తెలుసుకున్న పాల్వంచకు చెందిన చలువాది ట్రస్ట్ సభ్యులు ప్రకాష్, రాజ్యలక్ష్మి, కళాంజలి నాయుడు తదితరులు గురువారం రూ.13వేలు అందించారు.

సీడీపీవోగా విజయకుమారి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 22: ఐసీడీఎస్ కొత్తగూడెం సీడీపీవోగా విజయకుమారి గురువారం విధుల్లో చేరారు. ఆమె టేకులపల్లిలో ఏసీడీపీవోగా పనిచేశారు. పూర్తి అదనపు బాధ్యతలతో ఇక్కడకు వచ్చారు. ఇక్కడి ఇన్‌చార్జ్ సీడీపీవో సలోమి.. చండ్రుగొండకు బదిలీ అయ్యారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **శ్రీమతి సిలివేరు లక్ష్మి** W/o :**లేటు సిలివేరు రాజమల్లు**, వయస్సు:31సం॥లు, వృత్తి : గృహిణి, నివాసం : ఇ.నెం. 5-3-37, గోవిందు సెంటర్, ఇల్లందు గ్రామం మరియు ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి: భద్రాద్రి కొ